## కేసీఆర్ సర్కారులోనే బాగుండే..

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డితో విద్యార్థులు

వనపర్తి టౌన్, నవంబర్ 2 : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శనివారం వనపర్తిలోని తన స్వగృహంలో నాయకులు, కార్యకర్తలతో ముచ్చటిస్తున్నారు. ఇద్దరు గిరిజన విద్యార్థులు వినోద్, మురళి మంత్రి వద్దకు చేరు కొని దీపావళి పండుగ శుభాకాం క్షలు తెలిపారు. దీంతో వారిని మంత్రి ఆప్యాయంగా పలుకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. సారూ మేము గురుకుల పాఠశాలలో చదు వుతున్నామని, కేసీఆర్ పాలనలో చదువు, భోజనం, వస తులు చాలా బాగున్నాయని కృతజ్ఞతలు తెలిపారు. మేం 6వ వార్డులోని మెట్టుపల్లితం డాకు చెందిన వారమన్నారు. ఇందుకు నిరంజన్‌రెడ్డి విద్యార్థులను అభినందించి చిరుకానుక అందించారు. బాగా చదు వుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు.



మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డితో మాట్లాడుతున్న విద్యార్థులు

## బాలిక అఘాయిత్యంపై విచారణ

తిమ్మాజిపేట, నవంబర్ 2 : మండలంలోని ఓ గ్రామంలో మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగిన ఘటనపై శనివారం నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనకయ్యగౌడ్, బిజినేపల్లి ఎస్సై శ్రీనివాసులు విచారణ చేపట్టారు. బాలికతోపాటు, కుటుంబ సభ్యులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం రాత్రి బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిసింది.

## వేధించిన వ్యక్తిపై కేసు నమోదు

ధరూరు, నవంబర్ 2 : బాలికను వేధించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్ షుకూర్ శనివారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ధరూరు మండలం బూరెడ్డిపల్లికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు ఫోన్ చేయమని వేధిస్తున్నాడు. పదేపదే ఫోన్ చేసి మాట్లాడమని వేధిస్తున్నట్లు బాలిక తండ్రికి చెప్పింది. దీంతో బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




గొందిమల్ల సమీపంలోని కృష్ణానదిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

## మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అయిజ, నవంబర్ 2 : చేప పిల్లల విడుదలతో మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తుందని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసు కొని ఆర్థికంగా ఎదగాలని అలంపూర్ ఎమ్మెల్యే విజ యుడు అన్నారు. శనివారం అలం పూర్ మండలంలోని గొందిమల్ల సమీపంలో గల కృష్ణానదిలో మత్స్యశాఖ అధికారి షకీలాభానుతో కలిసి ఎమ్మెల్యే చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలోని కృష్ణా, తుంగభద్ర నదులతోపాటు చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చేపపిల్లల పెంపకంతో మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుందన్నారు. కార్య క్రమంలో మత్స్యశాఖ జిల్లా అధ్య క్షుడు గోపాల్, మున్సిపల్ చైర్మన్ మనోరమ, వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, గంగాధర్, మధుసూదన్‌రెడ్డి, తిప్పారెడ్డి, సర్దార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నిస్తే కేసులే..

## ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో ఖాకీలు

- అడుగడు గునా బీఆర్ఎస్ నేతల నిర్బంధం
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై కుట్ర కేసులు
- శ్రీకాంత్‌గౌడ్‌ను అక్రమంగా అరెస్ట్ చేసిన పోలీసులు
- అలం పుల్ ఎమ్మె ల్యేతో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను వదలని వైనం
- ధర్నాలు, ఆందో ళనలు చేస్తే జైలు పాలే..
- అధికారులపై హస్తం పార్టీ నేతల దాడులు
- రక్షకభటుల తీరుపై వెల్లు వెత్తు తున్న విమర్శలు

మహబూ బ్‌నగర్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పోలీసుల నిర్బంధ కాండ యథేచ్ఛగా కొనసాగుతోంది. అన్యా యాలు, అక్రమాలపై ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పోలీసు వ్యవస్థ అధికార పార్టీ చేతుల్లోకి వెళ్లిపో యింది. ధర్నాలు, ఆందో ళనలు చేసినా కేసులు పెట్టి బీఆర్ఎస్ నేతలను బెదిరిం పులకు గురిచేస్తున్నారు. తాజాగా మహబూ బ్‌నగర్‌లో దివ్యాం గుల ఇండ్లను ఎందుకు కూల్చారని ప్రశ్నిస్తే మాజీ మంత్రి తమ్ముడిపై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారు. సోషల్ మీడియాలో ఒక కార్యకర్త పోస్టు పెట్టడంతో అతడిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి చితక బాది బైండోవర్ చేశారు. ఇదేమిటని ప్రశ్నించిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌ డ్‌తోపాటు 19మందిపై కేసులు పెట్టారు. ఇక సీఎం సొంత నియోజకవర్గం కొడంగ ల్‌లో అంతా కాంగ్రెస్ నేతలదే హవా నడుస్తోంది. నారాయణపేట జిల్లాలో సీఎం నియోజకవర్గానికి వచ్చే మండలాల్లో ఏ చిన్న ఆందో ళన జరి గినా బొక్కలో పడేస్తున్నారు. రాత్రికి రాత్రి అరెస్టులు.. అక్రమ కేసులు బనా యించి వేధిస్తున్నారు. మహబూబ్‌నగర్‌లోని ఓ వైన్స్‌లో జరి గిన గొడవ కార ణంగా యువకుడి ప్రాణాలు పోయాయి. ఈ కేసులో ఓ ఎమ్మెల్యే బంధువు ఉండడంతో ఇంతవరకు అతడిని అరెస్టు చేయలేదు. ప్రభుత్వ ఉద్యో గిని కాపాడి స్టేషన్ గడప ఎక్కకుం డానే చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అలం పుల్‌లో ఎమ్మెల్యే హోదాలో నీళ్లు వదిలితే పోలీసులు హడా వుడి చేసి ఎమ్మెల్యేను అక్కడి నుంచి తరలించారు. కోస్గిలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వ బోమని రైతులు తెగేసి చెబితే వారిని కలిసి మద్దతు ఇచ్చిన పాపానికి ఓ మాజీ మంత్రితో సహా మాజీ ఎమ్మెల్యేలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్టేషన్లలో తిప్పి తర్వాత వదిలి పెట్టారు. పది నెలల కాలంలో పోలీసు వ్యవస్థ అంతా అధికార పార్టీ చెప్పు చేతుల్లోకి వెళ్లిందనే విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ నేతలను టార్గెట్ చేస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్బంధకాండ కొనసా గుతున్నది.

మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలో రెండు నెలల కిందట సర్వేనెంబర్ 525లోని ఆదర్శనగర్‌లో దివ్యాంగుల ఇండ్లను పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్రమంగా కూల్చివేయడంతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. దివ్యాంగులకు అండగా ఉండి వారికి ఆశ్రయం కల్పించి అన్నం పెట్టారు. ఈ పాపానికి బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేశారు. 2018లో ఇదే సర్వే నెంబర్లలో జరి గిన అక్రమాలపై ఆధారాలతో సహా కేసులు పెట్టగా, వాటిని తిరగ దోడి తాజాగా బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసులో మాజీ మంత్రి తమ్ముడు శ్రీకాం త్‌గౌ డ్‌ను అన్యాయంగా ఇరికించి జైలుకు పంపారు. ఇదంతా కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే జరిగిందనే ఆరోప ణలున్నాయి. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెం టీలపై బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఈ పోస్టులపై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే వన్ టౌన్ పోలీసులు సదరు కార్యకర్తలను స్టేషన్‌కు పిలిపించి చితక బాది తర్వాత రెవెన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేశారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బాధితులతో కలిసి స్టేషన్ ఎదుట బైఠా యించి నిలదీశారు. దీంతో పోలీసులు తమదే తప్పని అంగీకరించిన కొన్ని గంటల్లోనే కాంగ్రెస్ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి హడావిడిగా మాజీ మంత్రితోపాటు 19మందిపై కేసులు నమోదు చేశారు. దీంతో జిల్లా కేంద్రంలో ఈ కేసుల పరంపర చర్చనీయాంశగా మారింది. అన్యాయంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను టార్గెట్ చేస్తూ కేసులు పెడుతున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి.



మహబూబ్‌నగర్‌లో ఆందోళన చేస్తున్న దివ్యాంగులు (ఫైల్)

**జోగులాంబ గద్వాల జిల్లాలో..**

జోగులాంబ గద్వాల జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. అయితే ఇక్కడ అధికార పార్టీ కాంగ్రెస్ నేతలు చెప్పిందే వేదంగా మారింది. పోలీసు వ్యవస్థను తమ గుప్పెట్లో పెట్టుకుని ఆటాడిస్తున్నారు. తాము చెప్పిందే వేదం అంటూ హుకూం జారీ చేశారు. ఎమ్మె ల్యేలు ఉత్సవ విగ్ర హాల్లా మారిపోయారు. తన మాట పోలీసులు వినడం లేదని రాజ కీయ ఆధిపత్యం కోసం ఏకంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి పార్టీ మారడం చర్చనీయాంశంగా మారింది. దీంతో కాంగ్రెస్‌లో ఇరువర్గాల అలజడి మొద లైంది. ఈలోపు ఓ కాంగ్రెస్ నాయకుడి ఇంట్లో దొంగతనం, ఆ తర్వాత అనుమానస్పద స్థితిలో బాలిక చనిపోవడంపై పోలీసు యంత్రాంగం గద్వాలలో కాదని మల్దకల్‌లో కేసు పెట్టడం చక చకా జరి గిపో యాయి అభం, శుభం తెలియని బాలిక మర ణాన్ని కూడా రాజకీయంగా వాడుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. తాజాగా అలంపూర్ నియోజకవర్గంలో ఏకంగా తాసీల్దార్‌పై కాంగ్రెస్ నేతలు దాడికి దిగారు. తనపై దురుసుగా ప్రవర్తించారని పోలీసు కేసు పెడితే ఎస్సై స్పందిం చకపోవడం, స్టేషన్‌కు వెళ్లినా న్యాయం జరగకపోవడంతో రెవెన్యూ అసోసి యేషన్‌ను సంప్రదించాల్సి వచ్చింది. ఈ జిల్లాలో ఏకంగా పోలీసు వ్యవస్థ మొత్తం కాంగ్రెస్ చెప్పుచే తల్లో ఉందనడానికి ఇదే సాక్ష్యమని ఉద్యోగ సంఘాలు సైతం ఆరో పిస్తున్నాయి.

**నాగర్‌కర్నూల్ జిల్లాలోనూ ఇదే పరిస్థితి..**

నాగర్‌కర్నూల్ జిల్లాలో పోలీసులు చిన్న, చిన్న కేసుల్లో తీసుకొచ్చి లాఠీలు ఝుళి పిస్తున్నారు. ఇటీవల లింగాలలో ఓ పెట్రోల్ బంక్‌లో జరి గిన చిన్న గొడవకు కారణమైన ముగ్గురు యువకులను స్టేషన్‌కు పిలిపించి గుండ్లు కొట్టించి అవమానించారు. ఈ అవమానాన్ని తట్టు కోలేక ఓ యువకుడు ఆత్మ హత్యకు పాల్పడితే విషయం బయటకు వచ్చింది. ఈ ఘటనకు కారకు లైన పోలీసులపై బదిలీ వేటు వేసి చేతులు దులుపుకొన్నారు. ఎన్నికలైన కొన్ని రోజుల్లోనే సొంత నియోజకవర్గానికి వెళ్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరా జును కల్వకుర్తి వద్ద అడ్డు కొని నానా హంగామా సృష్టించారు. ఇదంతా కాంగ్రెస్ ఎమ్మె ల్యేల డైరె క్షన్‌లోనే జరి గింది. మిగతా చోటా మోటా నాయకుల తీరుపై ఇక చెప్పాల్సిన అవసరమే లేకుండా పోయింది. మాట వినని వారిని తమ దారికి తెచ్చుకుంటున్నారు. అన్యాయం జరి గిందని పోలీసు ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువ య్యారు. ఖాకీలు ఖద్దర్ డ్రెస్సులు వేసుకొని రాజకీయం చేస్తున్నారనే ఆరోప ణలున్నాయి. ఇప్ప టికైనా ఉన్నతా ధికారులు స్పందించి ఉమ్మడి జిల్లాలో జరు గుతున్న ఘటనపై దృష్టి సారించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**సీఎం సొంత నియోజకవర్గంలో**

**ఉక్కుపాదం..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యక్తి సీఎం కావడంతో మరింత అభివృద్ధి చెందు తుందని ఆశించి భంగపడ్డారు. సొంత నియోజకవర్గంలో కూడా సీఎం సోదరుల నిర్బం ధకాండ కొనసా గుతోంది. ఫార్మా సిటీకి వ్యతి రేకంగా రైతులు ఉద్యమాలు చేస్తున్నారు. ఈ ఉద్యమాలను పోలీసులు అణిచివేస్తున్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ల వెంట తిప్పుతున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు వస్తే చాలు ముందస్తు అరెస్టులు చేసి బీఆర్ఎస్ నేతలపై జులూం ప్రదర్శిస్తున్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

## హామీలు అమలయ్యే వరకు వదలం

- బీఆర్ఎస్వీ గద్వాల జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

అయిజ, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య స్పష్టం చేశారు. శనివారం పట్టణంలో నిర్వ హించిన బీఆర్ఎస్వీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెగా డీఎస్సీ వేస్తామని నమ్మించి అభ్యర్థులను నిండా ముంచిందని ఆరో పించారు. విద్యా భరోసా కింద రూ.5లక్షల కార్డును ఇస్తామని, అతీగతి లేకుండా కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. నిరుద్యో గులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పది పాసైతే రూ.10వేలు, ఇంటర్‌కు రూ.15వేలు, డిగ్రీకి రూ.20వేలు, పీజీకి రూ.50వేలు, పీహె చ్‌డీకి రూ.5లక్షలు ఇస్తామని గొప్పలు చెప్పి నేడు వాటి ఊసే లేదన్నారు. ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తామని చెప్పి పట్టిం చుకోవడం లేదన్నారు. విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు భరత్ బాబు, ఖాజావలి, సోమశేఖర్ నాయుడు, మత్తాలి, రాజు, మైబు, ఏలియా, పరశురాముడు, రామ్‌కుమార్, రవి తేజ, సూర్య తదితరులు పాల్గొన్నారు.



కురుమూర్తి స్వామి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

## కల్యాణం.. కమనీయం

- కనుల పండువగా కురు మూర్తి స్వామి కల్యాణం

చిన్నచింతకుంట, నవంబర్ 2 : అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు కురు మూర్తి రాయుడి కల్యాణాన్ని శనివారం అర్చకులు కనుల పండువగా నిర్వ హించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి, అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి తలంబ్రాలు పోశారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం మయూర వాహనంలో పల్ల కీసేవ నిర్వహించారు. ఆలయం నుంచి మెట్ల ద్వారా భక్తులు గోవింద నామస్మరణలతో భక్తిపారవశ్యంలో ముని గితేలారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఈవో మదనేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.



రథంపై ఆసీనులైన పాగుంట వేంకటేశ్వరస్వామి

## మార్మోగిన గోవింద నామం

కేటీదొడ్డి, నవంబర్ 2 : అశేష జనవా హిని మధ్య పాగుంట లక్ష్మీవేంక టేశ్వర బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. వేడుకలకు రాష్ట్ర ప్రజలే కాకుండా ఏపీ, కర్ణాటక నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. వేద పండి తులు శ్రీవారిని పల్ల కీలో ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించి, రథోత్సవంపై ఆసీనులు చేశారు. గోవిందనామ నామస్మర ణలతో పుర వీధులు మార్మోగాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు చేప ట్టారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి భక్తులతో కలిసి రథాన్ని లాగారు.

## లాహిరి లాహిరి లాహిరిలో..

- కృష్ణమ్మ ఒడిలో ఆహ్లాదకర ప్రయాణం
- టీజీ టూరిజం ఆధ్వర్యంలో లాంచీ ప్రారంభం



సోమశిల నుంచి శ్రీశైలం వెళ్తున్న లాంచీ

కొల్లాపూర్/శ్రీశైలం, నవంబర్ 2 : తెలంగాణ టూరిజం సంస్థ ఆధ్వర్యంలో పర్యాటకులకు వీలుగా సోమ శిల నుంచి శ్రీశైలం వరకు.., అలాగే సాగర్ నుంచి శ్రీశైలం వరకు కృష్ణమ్మ ఒడిలో పడవ ప్రయా ణాన్ని శనివారం ప్రారంభించారు. వాతావారణం అను కూలంగా ఉండడడంతోపాటు క్రూయిజ్ సీటింగ్ కెపాసి టీకి సరిపడా పర్యాటకులు రావడంతో సోమశిల నుంచి లాంచీ బయలు దేరింది. ప్రకృతి అందాల మధ్య లాహిరి లాహిరి లాహిరిలో అంటూ శ్రీశైలం క్షేత్రానికి ప్రయా ణికులు ఆహ్లాదకరంగా వెళ్లారు. ఆరు గంటల పాటు సాగే ప్రయా ణించి శ్రీశైలం పాతా ళగంగకు చేరుకున్నారు. శ్రీశైల మల్లికార్జునుడి దర్శన అనంతరం లాంచీ సోమవారం సోమశిలకు చేరుతుందని అధికారులు తెలిపారు. అలాగే ఉదయం 11 గంటలకు సాగర్‌లో 80 మంది పర్యాటకులతో బయలు దేరిన లాంచీ సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం లింగాలగట్టుకు చేరుకున్నది. నిత్యం ఉదయం సాగర్ నుంచి శ్రీశైలం వచ్చిన లాంచ్ మరుసటి రోజు శ్రీశైలం నుంచి సాగర్‌కు తిరుగు ప్రయాణమవుతుందని అధికారులు తెలిపారు. నల్లమల ప్రకృతి అందాలను వీక్షిస్తూ కృష్ణానదిపై పడవ ప్రయాణం చాలా ఆహ్లాదకరంగా ఉందని పర్యాటకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కార్తీకశోభ





శ్రీశైలం, జోగుళాంబ ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు



శ్రీశైలంలో పూజలు చేస్తున్న మహిళ

అయిజ, నవంబర్ 2 : జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో కార్తీక శోభ సంతరిం చుకున్నది. శనివారం కార్తీకమాసం ప్రారంభం కావడంతో జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వా ములకు అభిషేకం, అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అలం పుర్‌కు చేరుకుని తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం కార్తీక దీపాలను వెలిగించారు. భక్తుల సంఖ్య పెరు గుతున్న దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో పురందర్‌కుమార్, చైర్మన్ కొంకల నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు.

**శ్రీశైలంలో..**

శ్రీశైలం, నవంబర్ 2 : శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక మాసోత్సవాలు ఆరంభమయ్యాయి. తొలి రోజు భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రద్దీ రోజుల్లో గర్భాలయ స్పర్శదర్శనాలు నిలి పివేసి అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తుండడంతో భక్తులు సహకరించాలని ఈవో కోరారు. కార్తీక మాసాంతం ప్రతిరోజూ ప్రధాన ధ్వజస్తంభంపై వెలిగించే ఆకాశ దీప ప్రజ్వలన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. తెల్లవారుజాము 4:30 నుంచి సాయంత్రం 4వరకు, సాయంత్రం 05:30 నుంచి రాత్రి 11గంటల వరకు దర్శనాలు కల్పించినట్లు పేర్కొన్నారు. పౌర్ణమి ఘడియలు ప్రారంభమైన రోజు పాతాళగంగ వద్ద ఉన్న కృష్ణవేణి నదీమతల్లికి సారె సమర్పణ, గంగా హారతి నిర్వ హిం చనున్నట్లు తెలిపారు.



మారుతీనగర్ చెక్‌పోస్ట్ వద్ద ధాన్యం లారీని తిప్పి పంపిస్తున్న పోలీసులు

## తెలంగాణలోకి కర్ణాటక ధాన్యం!

- అడ్డు కొని తిరిగి పంపిన పోలీసులు

మాగ నూరు, నవంబర్ 2 : రాష్ట్రంలో ధాన్యం కొను గోలు కేంద్రాలు ప్రారంభం కావడంతో కర్ణాటక నుంచి అక్రమంగా ధాన్యాన్ని విక్ర యించేందుకు ప్రయత్నిస్తున్నారు. శనివారం కృష్ణ మండలం మారు తీనగర్ వద్ద కర్ణాటక బార్డర్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం వద్ద ధాన్యంతో వస్తున్న లారీని పోలీసులు అడ్డు కొని వివరాలు అడిగారు. మక్తల్ మండలంలోని ఓ రైస్ మిల్ ద్వారా కర్ణాటకకు తరలించానని, అక్కడ వడ్లను తీసు కోకపోవడంతో తిరిగి తీసు కొనస్తున్నట్లు చెప్పాడు. కాగా, కర్ణాటకలో సరైన ధర లేకపోవడంతో తెలంగా ణలో విక్రయించేందుకు ధాన్యాన్ని తీసు కొస్తున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయ శాఖ అధికారి సుదర్శన్ గౌడ్‌ను వివరణ కోరగా, కర్ణాటక నుంచి తెలంగా ణలోకి ధాన్యం రాగా, తిరిగి పంపించినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

## విద్యారంగం బలో పేతానికి కృషి

- రాష్ట్ర విద్యాక మిషన్ చైర్మన్ ఆకు నూరి మురళి

గద్వాల, నవంబర్ 2 : విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ఐడీవోసీ సమావేశపు హాలులో కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, డీఈవో, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యులతో సమావేశమై సూచనలు, సల హాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యార్థులకు మెరు గైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సూచనలు, సలహాలు స్వీకరించి సీఎంకు నివేదిస్తామని తెలిపారు. ఇందుకు పలువురు స్పందించి ప్రతి గ్రామంలో హైస్కూల్ ఏర్పాటు చేయాలని, అలాగే జూనియర్ కళా శాలలు విస్తరించాలన్నారు. గద్వాలలో డైట్, బీఈడీ కళా శాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కమిషన్ సభ్యులు జ్యోత్స్న శివారెడ్డి, చారకొండ వెంకటేశ్, విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ గట్టు, కేటిదొడ్డి మండలాల్లో అక్షరాస్యత శాతం తక్కువగా ఉందని తెలిపారు. 109 సమస్యలను కమిషన్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ ఏవైనా సల హాలు సూచనలు ఉంటే telangana@gmail.com కు పంపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బాధ్యతగా పనిచేయాలి : డీఐజీ

వనపర్తి టౌన్, నవంబర్ 2 : పోలీసు వృత్తి ఎన్నో సవా ళ్లతో కూడుకున్నదని, బాధ్యతగా పనిచే యాలని జోగుళాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం ఆయన ఎస్పీ కార్యాల యాన్ని తనిఖీ చేశారు. ఎస్పీ రావుల గిరి ధర్ పుష్పగుచ్ఛం అంద జేసి స్వాగతం పలికారు. అనంతరం కొత్త కోట, ఖిల్లా ఘణపురం, అమరచింత, పాన్‌గల్ పోలీస్ స్టేషన్లతోపాటు డీఎస్పీ కార్యాల యాన్ని డీఐజీ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది విధులు, రికార్డులను పరిశీలించారు. క్రైం డిజాస్టర్ రికార్డు, సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, ప్రభుత్వ ప్రాపర్టీ రిజిష్టర్లను పక్కాగా నిర్వహించాలన్నారు. డయల్ 100కు ఏ కాల్ వచ్చినా సమస్య పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలన్నారు. బ్లూకోర్ట్స్, పెట్రోలింగ్ నిర్వ హించేలా చర్యలు చేప ట్టాలని సీఐలకు సూచించారు. డీఎస్పీ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, తదితర అంశాలను డీఎస్పీ వెంక టేశ్వరరా వును అడిగి తెలుసుకున్నారు. ఎస్సైలతో సమీక్ష నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ భాగాలైన ఎస్‌బీ, డీసీఆర్బీ, వివిధ సెక్షన్ల రికార్డులను పరిశీలించారు. కార్య క్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ రత్నం, సీఐలు కృష్ణ, రాంబాబు, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, అప్పలనా యుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.